క్లుప్తంగా

దీపావళి శుభాకాంక్షలు

నల్లగొండ క్రైం: జిల్లా ప్రజలందరికీ ఎస్పీ శరత్ చంద్ర పవార్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. బాణసంచా కాల్చే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

నోట్ పుస్తకాల పంపిణీ



నోట్ పుస్తకాలతో విద్యార్థులు

చండూరు : మండలంలోని కొండాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు అమ్మ ఉమెన్స్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ వ్యవస్థాపక అధ్యక్షుడు బరిగెల ఉమాశ్రీనివాస్ బుధవారం ప్రధానోపాధ్యాయుడు భూతం ముత్యాలుతో కలిసి నోట్ పుస్తకాలు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భద్రయ్య, జనగాం పావని, నిర్మల, కట్ట రామకృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

నల్లగొండ: పట్టణంలోని ఎన్జీ కాలేజీ మైదానంలో బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యులు డయాబెటిక్, బీపీ పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరానికి 100 మంది హాజరై ఉచితంగా పరీక్షలు చేయించుకున్నారు. బండారు ప్రసాద్, పుల్లారావు, చారి, యాస సరళ, సత్యశ్రీ, హేమలత, శివ పాల్గొన్నారు.

వనిపాకలలో సివిల్‌రైట్స్ డే

చిట్యాల: మండలంలోని వనిపాకల గ్రామంలో సివిల్ రైట్స్ డేను బుధవారం రెవెన్యూ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ కుల రహిత, మత రహిత సమాజానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా దళిత కాలనీలోని సమస్యలను అధికారులు తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విజయ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా మాస కల్యాణం



మాస కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

నకిరేకల్ : పట్టణంలోని శివాలయంలో బుధవారం 116వ మాస కల్యాణ వేడుకలను ఆలయ పూజారి జిగురు లక్ష్మీనర్సింహమూర్తి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆలయ చైర్మన్ ఉప్పల రమేష్, ధర్మకర్తలు కొండ వెంకన్న, బొప్పని యాదగిరి, చెన్న చంద్రశేఖర్, కందాల ప్రవీణ, మాజీ చైర్మన్లు వీరవెల్లి రఘునాథ్, కొండ జానయ్య గౌడ్, వీర్లపాటి జానయ్య, మంచుకొండ సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

సరుకుల పంపిణీ

చండూరు : పట్టణంలోని గాంధీజీ పాఠశాలలో బుధవారం ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు 22 పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఐ వెంకన్న గౌడ్, ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కోడి అరుణ, కోడి ప్రీతి, కోడి శృతి, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

నకిరేకల్ : వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ జాతీయ నాయకుడు గోలి మధుసూదన్‌రెడ్డి అన్నారు. నకిరేకల్ మండలం నోముల గ్రామంలో మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ మండల అధ్యక్షుడు యానాల శ్రీనివాస్‌రెడ్డి, గుడుగుంట్ల సాయన్న, చనగాని రాములు, ఉప్పల నాగరాజు, బాదిని యాదయ్య, పెద్దులు తదితరులు పాల్గొన్నారు.

అంజయ్యకు ఘన నివాళి

నకిరేకల్ : మంగళపల్లి గ్రామానికి చెందిన ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు కందికంటి అంజయ్య సంస్మరణ సభ బుధవారం నకిరేకల్ పట్టణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల, సంఘాల నాయకులు పాల్గొని అంజయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ నేత దైద రవీందర్, ఏవీఎం విద్యాసంస్థల అధినేత కందాల పాపిరెడ్డి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చపాతి యాదగిరి, జిల్లా అధ్యక్షుడు బామిని సైదులు, వెంకట్ పాల్గొన్నారు.

కేతేపల్లి: ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన రిటైర్డ్ ఎస్ఐ అలుగుబెల్లి జగన్మోహన్‌రెడ్డి దశదిన ఖర్మ బుధవారం కేతేపల్లిలో నిర్వహించారు. మాజీ ఎంపీ బడుగుల లింగయ్య ఈ కార్యక్రమంలో పాల్గొని జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

వినూత్న రీతిలో పన్ను వసూలు

- చండూరులో కార్మికులకు ఆరు నెలలుగా అందని వేతనాలు
- పన్నులు వసూలు చేస్తేనే జీతాలు ఇస్తామన్న అధికారులు
- ఉదయాన్నే ఇంటింటికీ వెళ్లి వసూలు చేస్తున్న సిబ్బంది
- బిల్లు చెల్లించకుంటే నల్లా కనెక్షన్ కట్

చండూరు : ఆస్తి పన్ను, నల్లా బిల్లులు బకాయి పడ్డారో ఇక అంతే.. మీ ఇంటి వద్దకు తెల్లారేసరికి మున్సిపల్ సిబ్బంది వచ్చి చెల్లించే వరకు వినూత్న పద్ధతిలో తిష్ట వేసి మౌనం వహిస్తారు. పన్నులు చెల్లిస్తేనే అక్కడి నుంచి వెళ్తారు. చండూరు మున్సిపల్ పరిధిలో ప్రజలు ఆస్తి పన్నులు, నల్లా బిల్లులు ఏళ్లుగా చెల్లించక పోవడంతో బకాయిలు భారీగా పేరుకుపోయాయి. దీంతో కార్మికులకు ఆరు నెలలుగా వేతనాలు చెల్లించలేదు. పన్నులు వసూలు చేసి వేతనాలు తీసుకోవాలని సిబ్బందికి అధికారులు సూచించారు. దీంతో గత శుక్రవారం నుంచి బిల్లుల వసూలుకు సిబ్బంది శ్రీకారం చుట్టారు. ఎక్కువ మొత్తంలో బిల్లులు చెల్లించని వారి ఇంటి ముందుకు మున్సిపల్ సిబ్బంది వెళ్లి చెల్లించేవరకు అక్కడే కూర్చుంటున్నారు. అయినా స్పందించని వారి నల్లా కనెక్షన్‌ను వెంటనే తొలగిస్తున్నారు.

2 వేలకుపైగా నల్లా కనెక్షన్లు

చండూరు మున్సిపల్ పరిధిలో రెండు వేలకుపైగా నల్లా కనెక్షన్లు ఉన్నాయి. నల్లా కనెక్షన్ ఉన్నవారు



ఆస్తిపన్ను చెల్లించాలని చండూరు పట్టణంలో ఓ ఇంటి ఎదుట మౌనంగా నిల్చున్న సిబ్బంది

ప్రతి నెలా రూ.100 మున్సిపాలిటీకి చెల్లించాల్సి ఉంటుంది. అయితే చండూరులో నల్లా కనెక్షన్లు తీసుకున్న చాలామంది గృహ వినియోగదారులు ఏళ్లుగా బిల్లులు చెల్లించలేదు. దీంతో వేలకు వేల రూపాయలు బిల్లులు పేరుకుపోయాయి. ఇప్పటికే ఆస్తి పన్నులు, నల్లా బిల్లులు చెల్లించని వారికి మున్సిపల్ కార్యాలయం నుంచి నోటీసులు అందాయి. నోటీసులకు స్పందించని వారిపై సిబ్బంది బిల్లుల వసూలుకు కఠినంగానే వ్యవహరించనున్నారు.

49 మంది కార్మికులకు అందని వేతనాలు..

ఆస్తి పన్నులు, నల్లాల బిల్లుల బకాయిలు పేరుకుపోవడంతో 49 మంది మున్సిపల్ కార్మికులకు ఆరు నెలలుగా వేతనాలు చెల్లించలేదు. ప్రతి నెలా రూ.3 లక్షల కుపైగా వసూలు కావాల్సి ఉండగా నెలకు రూ.లక్షకు పైగా వసూలు అవుతున్నాయి. దీంతో



నల్లా కనెక్షన్ తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

ప్రజలు సహకరించాలి

చండూరు పట్టణ ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరిస్తేనే మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుంది. రాబడి లేక ఐదు నెలలుగా కార్మికులకు వేతనాలు అందించలేదు. పట్టణ ప్రజలు నల్లా బిల్లులు, ఆస్తి పన్నుల బకాయిలు చెల్లించి చండూరు పట్టణ అభివృద్ధికి సహకరించాలి.

– మున్వర్ అలీ, చండూరు మున్సిపల్ కమిషనర్

మున్సిపల్ కార్మికులకు వేతనాలు అటుంచితే కార్యాలయం ఖర్చులకు సైతం మున్సిపాలిటీకి ఇబ్బందిగా మారింది. పేరుకుపోయిన బిల్లులు పూర్తిస్థాయిలో వసూలు చేస్తేనే మున్సిపల్ కార్మికులకు జీతాలు అందే అవకాశం ఉంది.

పర్రె కాల్వ అభివృద్ధికి సహకరిస్తా

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

కేతేపల్లి: పర్రె కాల్వను అభివృద్ధి చేసి సాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. మూసీ నది నుంచి కేతేపల్లి మండలంలోని భీమారం గ్రామంలో పొలాలకు సాగు నీటిని అందించే పర్రె కాల్వ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ గ్రామానికి చెందిన పలువురు రైతులు, కాంగ్రెస్ నాయకులు బుధవారం ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని కలిసి వినతిపత్రం అందజేశారు. పలు గ్రామాల గుండా ప్రవహిస్తున్న పర్రె కాల్వను ఒక వైపు నుంచి మరో వైపు దాటేందుకు వేసిన గూనలు ఇరుకుగా ఉండడంతో చివరన ఉన్న భీమారం గ్రామంలోని పంట పొలాలకు నీరు సక్రమంగా అందడం లేదని వివరించారు. గూనల స్థానంలో కల్వర్టు, వంతెనలు నిర్మించాలని



ఎమ్మెల్యే వేముల వీరేశానికి వినతిపత్రం అందజేస్తున్న రైతులు

కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాల్వ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బడుగుల కవితనరేందర్, రైతులు బడుగుల ఆనందం, దూబని రాంచంద్రయ్య, బెంజారపు పరమేష్, మేకల ఎర్రయ్య, మేకల సైదులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

చిట్యాల: కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య డిమాండ్ చేశారు. చిట్యాల పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం వారు సీపీఎం, రైతు సంఘం నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ మండల రూరల్ కార్యదర్శి అర్రూరి శ్రీను, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఐతరాజు నర్సింహ, మండల



ధాన్యం రాశిని పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

అధ్యక్షుడు లడే రాములు, గుడిసె లక్ష్మీనారాయణ, జిట్ట స్వామి, బాబురావు, రాములు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



నకిరేకల్ : కరాటే పోటీలకు ఎంపికైన విద్యార్థులు

చండూరు : సంగారెడ్డిలో నవంబర్ 2, 3, 4వ తేదీల్లో జరగనున్న రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ కరాటే పోటీలకు అండర్-14, 17 విభాగంలో గాంధీజీ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. అండర్-14 విభాగంలో సీహెచ్.విష్ణు, ఎం.చక్రధర్, అండర్-17 విభాగంలో ఎం.శ్రీనిధి ఉమ్మడి నల్లగొండ జట్టుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో బుధవారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను ఎస్ఐ.వెంకన్నగౌడ్ సన్మానించారు. కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, కరస్పాండెంట్ కోడి శ్రీనివాసులు, కరాటే మాస్టర్ శ్రీధర్ సాగర్, విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, విజయకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నకిరేకల్ విద్యార్థుల ప్రతిభ

నకిరేకల్ : నల్లగొండ పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కరాటే పోటీల్లో నకిరేకల్ డివిజన్‌కు చెందిన పలువురు విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని నకిరేకల్ కరాటే మాస్టర్ అంతటి సోములుగౌడ్ తెలిపారు. వివిధ కేటగిరి, విభాగాల్లో అమని, త్రివేణి, వర్షిత్, సమీర్, కొండ ప్రణీత, మహాలక్ష్మి, జ్యోతిక, చరణ్, విజయ్‌కుమార్, అంజి, శివరామ్‌లు ఎంపికయ్యారని పేర్కొన్నారు. వీరంతా పెద్దపల్లిలో నవంబర్ రెండో వారంలో జరగనున్న రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో పాల్గొననున్నారని తెలిపారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

చిట్యాల: మండలంలోని పెద్దకాపర్తి జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు హేమంత్, చందు, శ్రావ్యశ్రీ అండర్-14 విభాగంలో జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్‌లో ఖోఖో జట్టుకు ఎంపికయ్యారు. వీరు త్వరలో జరగనున్న జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్‌లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారు. జిల్లా జట్టుకు ఎంపికైన విద్యార్థులను ఆ పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు బుధవారం అభినందించారు.

మృతదేహంతో మున్సిపల్ కార్మికుల ధర్నా

చండూరు : స్థానిక మున్సిపాలిటీలో వాటర్‌మన్‌గా విధులు నిర్వహిస్తున్న బొమ్మకంటి భిక్షమయ్య (57) విధి నిర్వహణలో భాగంగా గేట్‌వాల్వ్ తిప్పే క్రమంలో ప్రమాదవశాత్తు సంపులో పడి బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడు. దీంతో భిక్షమయ్య కుటుంబాన్ని ఆదుకోవాలంటూ తోటి కార్మికులు, బంధువులు, సీఐటీయూ ఆధ్వర్యంలో చండూరు మున్సిపల్ కార్యాలయం ఎదుట మృతదేహంతో బుధవారం సాయంత్రం ధర్నా నిర్వహించారు. మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వం నుంచి రావాల్సిన ఎక్స్‌గ్రేషియా బాధిత కుటుంబానికి రావడం లేదని, కార్మికుల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

భిక్షమయ్యకు నివాళి

భిక్షమయ్య మృతదేహాన్ని బుధవారం సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి సందర్శించి



చండూరు మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చిన్నపాక లక్ష్మీనారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ్య, చిట్టిమల్ల లింగయ్య, వెంకటేశం, చొప్పరి దశరథ, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠీ

కనగల్: ప్రభుత్వం చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠీ ఆదేశించారు. బుధవారం ఎన్యుమరేటర్లకు, సూపర్‌వైజర్లకు కనగల్ రైతు వేదికలో నిర్వహించిన శిక్షణలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలను ఎన్యుమరేటర్లు నవంబర్ 6 నుంచి 18 వరకు ఇంటింటికీ తిరిగి నమోదు చేయాలన్నారు. ఫార్మాట్‌లో సూచించిన వివరాలను తప్పులు దొర్లకుండా నింపాలన్నారు. కనగల్ మండలంలో 135 మంది ఎన్యుమరేటర్లను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వై.అశోక్‌రెడ్డి, తహసీల్దార్ బి.పద్మ, ఎంపీడీఓ టీ.జయరాం, ఎంపీఓ కె.సుమలత, ఏఓ బెజవాడ అమరేందర్‌గౌడ్, డీటీ పార్వతమ్మ, ఆర్ఐ సునీత, ఏఆర్ఐ యాదగిరి, ఏపీఎం హరి, ఏపీఓ సుధాకర్, జూనియర్ అసిస్టెంట్ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా నిర్వహించాలి

చిట్యాల: రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో నవంబరు 6వ తేదీ నుంచి నిర్వహించనున్న కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని ఎన్యుమరేటర్లకు అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ సూచించారు. చిట్యాల పట్టణంలో బుధవారం చిట్యాల మండల పరిధిలోని గ్రామాలకు నియమించబడిన ఎన్యుమరేటర్లకు, సూపర్‌వైజర్‌లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రావణ్‌కుమార్, తహసీల్దార్ కృష్ణనాయక్, ఎంపీడీఓ జయలక్ష్మి, ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.

సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

కట్టంగూర్: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, కుల గణన సమగ్ర సర్వేను పారదర్శంగా నిర్వహించాలని అడిషనల్ కలెక్టర్ జె.శ్రీనివాస్ ఎన్యుమరేటర్లను ఆదేశించారు. ఇంటింటి సమగ్ర సర్వేపై బుధవారం కట్టంగూర్‌లో ఎన్యుమరేటర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల ప్రత్యేక అధికారి వి.కోటేశ్వర్‌రావు, తహసీల్దారు ప్రసాద్, ఎంపీఓ చలపతి, ఏఈలు జమీల్, నవీన్, శ్రీనివాస్, ఎంపీఓ సైదులు, ఏపీఓ రాంమ్మోహన్ పాల్గొన్నారు.



కనగల్: మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠీ

చండూరు(గట్టుప్పల్) : ప్రభుత్వం నవంబర్ 6 నుంచి 20 వరకు గ్రామాల్లో నిర్వహించే కుటుంబ సమగ్ర సర్వేను పకడ్బందీగా చేయాలని ఆర్డీఓ శ్రీదేవి సూచించారు. బుధవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో ఎన్యూమరేటర్లకు నిర్వహించిన ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాములు, ఎంపీఓ మాధవరెడ్డి, కార్యదర్శి షఫీ పాల్గొన్నారు.

నకిరేకల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని నకిరేకల్ మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్‌కుమార్ కోరారు. నకిరేకల్‌లోని నిమ్మ మార్కెట్‌లో ఉన్న రైతు వేదికలో బుధవారం అధికారులకు, సిబ్బందికి నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తహసీల్దార్ జమురుద్దీన్, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఏపీవో రమణయ్య, ఐబీ ఏఈ పాండునాయక్ పాల్గొన్నారు.

కేతేపల్లి: సామాజిక, ఆర్థిక, కుల సమగ్ర ఇంటింటి సర్వేను పక్కాగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి, డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి అన్నారు. కేతేపల్లిలోని రైతు వేదిక భవనంలో ఇంటింటి కుటుంబ సర్వేపై మండల స్థాయిలో ఎన్యుమరేట్లకు బుధవారం



చిట్యాల: మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్

నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, తహసీల్దారు ఎస్.మధుసూదన్‌రెడ్డి, ఏఓ బి.పురుషోత్తం, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

మర్రిగూడ : సమగ్ర కులగణన సమర్థవంతంగా నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి బి.వేణుగోపాల్ అన్నారు. బుధవారం మర్రిగూడ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంతోపాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్యుమరేటర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో తహసీల్దార్ బక్క శ్రీనివాస్, ఎంపీడీఓ జి.చినమునయ్య, డీటీ జాటూరు తారకరామన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

నాంపల్లి : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కుటుంబ సమగ్ర సర్వేకు ప్రజలు ఎన్యుమరేటర్లకు సహకరించాలని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్ అన్నారు.నాంపల్లి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం కుటుంబ సమగ్ర సర్వేపై ఎన్యుమరేటర్ల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తహసీల్దార్ దేవ్‌సింగ్, ఎంపీడీఓ స్వర్ణకుమారి, మస్టర్ ట్రైనర్స్, సీసీ సత్యనారాయణ పాల్గొన్నారు.



గట్టుప్పల్ మండల కేంద్రంలో మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీదేవి



నకిరేకల్ : మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్‌కుమార్

పేద విద్యార్థులను ఆదుకోవడమే లక్ష్యం



ఆర్థికసాయం అందజేస్తున్న చెరుకు లక్ష్మీ

నల్లగొండ రూరల్: చదువులో రాణిస్తూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విద్యార్థులకు ఆర్థికసాయం చేయడమే తమ ఫౌండేషన్ లక్ష్యమని హంస ఫౌండేషన్ చైర్మన్ చెరుకు లక్ష్మీ అన్నారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని నవ్య ఆస్పత్రిలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నార్కట్‌పల్లి మండలం పెరుమాండ్లబావి గ్రామానికి చెందిన షేక్ అల్తాఫ్ పేదకుటుంబంలో పుట్టి కష్టపడి చదవి సిద్దిపేట లోని సురభి మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్‌లో సీటు పొందాడు. అదేవిధంగా నల్లగొండకు చెందిన కుడతల స్పందన ఎంబీబీఎస్‌లో సీటు పొందింది. వీరిద్దరికి చెరో రూ.20 వేల చొప్పున సాయం అందించినట్లు చెరుకు లక్ష్మీ తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ చెరుకు సుహాస్, ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్‌కె.చాంద్, కొండేటి మురళి, శివకుమార్, రాజు, నవీన్ రెడ్డి, సురేందర్ మమత పాల్గొన్నారు.

ఎస్పీటీ మార్కెట్ వస్త్ర ప్రియులకు వేదిక



డ్రా తీస్తున్న మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

రామగిరి(నల్లగొండ): జిల్లా కేంద్రంలోని ఎస్పీటీ మార్కెట్ వస్త్ర ప్రియులకు మంచి వేదిక అని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఎస్పీటీ మార్కెట్ 35వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన లక్కీ డ్రా కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. అనంతరం లక్కీ డ్రా తీసి విజేతలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, ఎస్పీటీ మార్కెట్ మర్చంట్ కమిటీ గౌరవ అధ్యక్షుడు చిలువేరు చంద్రయ్య, ముఖ్య సలహాదారులు రాపోలు శ్రీనివాసులు, అధ్యక్షుడు పెండెం వీరాంజనేయులు, ఉపాధ్యక్షులు మిర్యాల సత్యనారాయణ, గంజి వెంకటేశం, కార్యదర్శి సంగెం విష్ణు, సహాయ కార్యదర్శి సంగిశెట్టి నర్సింహ, కోశాధికారి సూరేపల్లి శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పొదుపుపై అవగాహన

మర్రిగూడ : ప్రపంచ పొదుపు దినోత్సవం సందర్భంగా బుధవారం మర్రిగూడ మండలంలోని దామెరభీమనపల్లి పాఠశాలలోని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు ఉదావత్ లచ్చిరాం పొదుపుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు కొండ శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

కనగల్ : రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని నల్లగొండ ఏఎంసీ చైర్మన్ జూకూరి రమేష్ అన్నారు. బుధవారం కనగల్ సబ్ మార్కెట్ యార్డ్ ప్రహరీ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రూ.20 లక్షల వ్యయంతో మార్కెట్ యార్డులో చెట్లను తొలగించి మట్టితో చదును చేసి ఐకేపీ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఏఎంసీ కార్యదర్శి శ్రీనాథరాజు, సూపర్‌వైజర్ ప్రవీణ్‌కుమార్, మాజీ జెడ్పీటీసీలు మందడి రామచంద్రారెడ్డి, నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, నర్సింగ్ సునీతకృష్ణయ్య, ఎండి హఫీజోద్దీన్, మార్కెట్ డైరెక్టర్లు ఎస్‌కె.కరీముల్లా, సుజాత,శ్రీను, పగిడిపాటి సత్తయ్య, పెద్దులు, వెంకన్న, యాదగిరి, పరశురాం, సైదిరెడ్డి మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రహరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఏఎంసీ చైర్మన్ జూకూరి రమేష్

భారీ వర్షం.. లోతట్టు ప్రాంతాలు జలమయం



సావర్కర్ నగర్‌లోని టీవీ రిపేరింగ్ సెంటర్‌లో వర్షపు నీటిలో మునిగిపోయిన టీవీలు




పానగల్ రోడ్‌లో జలమయమైన రహదారి

నల్లగొండ టూటౌన్: నీలగిరి పట్టణంలో బుధవారం సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల వరకు భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురవడంతో ప్రజారవాణ స్తంభించింది. భారీ వర్షం రావడంతో పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. పట్టణంలోని శివాజీనగర్, పానగల్ రోడ్డు, అవుట్‌డోర్ స్టేడియం, ప్రకాశం బజార్, శాంతినగర్, చైతన్యపురి కాలనీ, హిమగిరి కాలనీ, ఆర్టీసీ కాలనీ, పద్మావతి కాలనీ, రామగిరి రోడ్డు, ఆర్పీరోడ్డు తదితర లోతట్టు ప్రాంతాల్లో భారీగా వర్షం నీరు చేరింది. పానగల్ వద్ద భారీ వరద కారణంగా రాకపోకలకు అంతరాయం కలిగింది.



పానగల్ ఫ్లై ఓవర్ కింద..

పాఠశాలల్లో దీపావళి వేడుకలు



చండూరు : సన్‌షైన్ పాఠశాలలో హ్యాపీ దీపావళి ఆకారంలో కూర్చున్న విద్యార్థులు

చండూరు : స్థానిక సన్ షైన్ పాఠశాలలో బుధవారం దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులు స్వయంగా తయారు చేసిన మట్టి ప్రమిదల్లో దీపాలు వెలిగించారు. విద్యార్థులు హ్యాపీ దీపావళి అక్షరమాల ఆకారంలో కూర్చుని దీపావళి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కరస్పాండెంట్ కోడి వెంకన్న, కోడి సుష్మ, ప్రిన్సిపాల్ రవికాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిట్యాల: పట్టణంలోని ఠాగూర్ విద్యాలయంలో విద్యార్థులు బుధవారం దీపావళి వేడుకలను నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పెద్ది నరేందర్, ఉపాధ్యాయులు ఆనంద్‌కుమార్, షేక్ షమీమ్, స్వప్న, జ్యోతి, రమాదేవి, జుబేదా, ధనలక్ష్మీ, మాధవి, మౌనిక, ప్రసన్న, కీర్తి పాల్గొన్నారు.